

నేటి దినపత్రిక


సూర్య

అన్నమయ్య

www.suryaa.com

బుధవారం | 2 జులై 2025

పేజీలు 8


# తొలి అడుగులో ప్రజా సంక్షేమం

అందరి ప్రభుత్వంగా పాలించడమే లక్ష్యం

-ఏడాది పాలనలో ఎన్నో విజయాలు

▲ ప్రజా పరిపాలన అంటే కూటమి ప్రభుత్వానిదే

▲ ముఖ్యమంత్రి ఆద్వర్యం లో అభివృద్ధి దిశగా రాష్ట్రం

▲ అవినీతి నాయకులతో కూర్చొని అవినీతి పై వ్యాఖ్యలు హాస్యాస్పదం

▲ రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:**
తొలి అడుగు లోనే సుపరిపాలన తో సంక్షేమమే లక్ష్యంగా ,రాష్ట్ర అభివృద్దే ధ్యేయం గా ప్రభుత్వం పని చేస్తుందని,సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందించే మంచి అవకాశం ఉందని,ఏడాది పాలనలో ఎన్నో విజయాలు సాధించామని రాజంపేట టిడిపి పార్ల మెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.మంగళవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఏడాదిలో పాలన అంటే చూపించి, భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం ప్రజల దగ్గర కే వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం కోసం తొలి అడుగు పూర్తిచేసి ప్రజలలోకి వెళ్తున్నామన్నారు. ఏడాదిలో పింఛన్‌ను ఎలా పెంచి అందిస్తున్నామో ప్రజలు చూస్తున్నారని,అలాగే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, దీపం, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షే మం, డీఎస్సీ, పోలీసు నియామకాలు, పారిశ్రామిక అభివృద్ధి తో పాటు పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు, రాష్ట్రానికి వచ్చిన అనేక కంపెనీ లు ఇలా ఒకటి ఏమిటి అన్ని కులాలకు మతాలకు మంచి చేసిన మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం అని ఆయన తెలియజేశారు.

**అవినీతి వ్యక్తుల మధ్యలో కూర్చొని సుగవాసి వ్యాఖ్యలు హాస్యాస్పదం**

అవినీతితో నిండిపోయి, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన వారిమధ్యలో కూర్చొని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించిన పార్టీ పై సుగవాసి బాలసుబ్రమణ్యం చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు మిగతా 2లో



## ఒంటిమిట్ట మండలంలో "సుపరిపాలనకు తొలి అడుగు

-ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం,,,

-మనం చేసే మంచిని వివరించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

-హాజరుకానున్న చమర్తి జగన్ మోహన్ రాజు,,,

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్‌బీ ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం, కొండమాచపల్లిలో "సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్" కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంకు రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హాజరుకానున్నారు. ఇదొక ప్రజా ప్రత్యక్ష కార్యక్రమంగా, కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు అ ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి అవసరాలు, సమస్యలు, సూచనలను మిగతా 2లో



## రాజంపేట మున్సిపాలిటీలో రూ.37 లక్షలు అదనం

-పెన్షన్ల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం



**రాజంపేట, మేజర్ న్యూస్:** వృద్ధులు, వికలాంగులు, ఇతర పింఛన్ ఆధారిత లబ్ధిదారులకు గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం దాదాపు 37 లక్షల రూపాయలు అదనంగా చెల్లిస్తుంది. గత వైకాపా ప్రభుత్వంలో రాజంపేట మున్సిపాలిటీలో 3202 పింఛన్ లబ్ధిదారులు ఉండగా అప్పటి ప్రభుత్వం ఒక కోటి 55 వేల 500 రూపాయలు లబ్ధిదారులకు అందజేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం పెన్షన్లను భారీగా పెంచడంతో ప్రస్తుతం అదే 3202 మంది లబ్ధిదారులకు 37 లక్షలు అదనంగా చెల్లిస్తూ ప్రస్తుతం ఒక కోటి 37 లక్షల 64 వేల రూపాయలు అందిస్తుంది. అంటే గతంలో ఉన్న లబ్ధిదారులకే ప్రభుత్వం ఒక్క రాజంపేట మున్సిపాలిటీలోనే 37 లక్షలు పింఛన్ డబ్బులు చెల్లిస్తూ ఉండడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఒక్క రాజంపేట మున్సిపాలిటీలోనే ఇంత మేర పింఛన్ పెరుగుదల కనిపిస్తుంటే, మరి రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలోకి వెళుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సుపరిపాలన తొలి అడుగు పేరుతో కూటమి నాయకులు గ్రామాల బాట పడుతుండడంతో ప్రతి మండలం, ప్రతి పంచాయతీకి సంబంధించి గత ప్రభుత్వ చెల్లింపులు, కూటమి ప్రభుత్వ చెల్లింపులను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం కూటమి నాయకులు చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని వివరించేందుకు సిద్ధమవుతున్నారు.



## జనసేన పార్టీలో చురుకైన నేత పగడాల ప్రసాద్ రాయల్

### - పుట్టినరోజు వేళ కొనియాడిన ఆ పార్టీ నేతలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ బి.కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్ రాయల్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జ్యోతి బస్టాండ్ నందు కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్,బి.కొత్తకోట మండల సీనియర్ జనసేన నాయకులు చింతల కిరణ్ రాయల్,కురబలకోట మండలం నుండి శెట్టి రాజేష్,తంబళ్లపల్లి మండల సీనియర్ నాయకులు ఎద్దుల నరసింహులు మరియు పిటిఎం మండలాధ్యక్షులు శంకర్,ఉపాధ్యక్షుడు సూరి,బి.కొత్తకోట మండల ఉపాధ్యక్షులు తిరుమల మనోహర్ రాయల్,బి.కొత్తకోట మండల సీనియర్ నాయకులు వికటకవి నాగేంద్ర రాయల్,తంబళ్లపల్లి ఆరు మండలాల జనసైనికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి పగడాల ప్రసాద్ రాయల్ విశేష కృషి చేస్తున్నారన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు,సిద్ధాంతాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారని,అదేవిధంగా మండలంలోని జన సైనికులకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.నిరంతరం జనసేన పార్టీ అభ్యున్నతికై పనిచేస్తున్న ప్రసాద్ రాయల్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.





## తొలి అడుగులో ప్రజా సంక్షేమం,,,

**(మొదటి పేజీ తరువాయి)**గా ఉందని,ముందు నీ పక్కన కూర్చున్న నాయకుల తో ప్రమాణం చేయించి మాట్లాడాలనీ, వైఎస్ఆర్సిపి పార్టీ లో చేరి సుగవాసి బాలసుబ్రమణ్యం లాంటి వ్యక్తి అవినీతిపై వ్యాఖ్యలు చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందనీ చమర్తి విమర్శించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర మొత్తం కూటమి గాలివీచిన రాజంపేటలో మీరు ఎందుకు ఓడిపోయారో ఎవరు ఏమిటో ప్రజలకు తెలుసు అని,అందుకే ప్రజలు ఓడించిన విషయం ఆయనకు అర్థం కాలేదేమో అని,రాజంపేట ప్రాంతం ఎంతో పుణ్య భూమి అని,అలాంటి పుణ్య భూమి లో నివసిస్తున్న ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యం కూటమి పార్టీ కి ఉందని ఆయన తెలియజేశారు.అసలు టిడిపి నీ విమర్శించే నైతిక విలువలు బాలసుబ్రమణ్యం కు లేవని,వైసీపీ నాయకులతో కుమ్మక్కు అయిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని,ఒకరిని ప్రశ్నించే టపుడు మనం ఎక్కడ ఉన్నామో ఆలోచించుకోవాలని ఆయన తెలియజేశారు.అందుకే ఏ ఒక్క టిడిపి కార్యకర్త నీ వెంట రాలేదు అంటే నీ గుట్టు నాయకులకు కార్యకర్తలకు అందరికి తెలుసని ఆయన అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రభుత్వానికి నష్టం ఏమి లేదని,రాష్ట్ర ము కోసం చేసే మంచి పనులలో మార్పు ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సుధాకర్, రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, సిద్ధవటం టిడిపి యువ నాయకులు రాజా నాయుడు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ నాయకులు పీరు సాహెబ్ పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# పెన్నా తోడేస్తున్న ఇసుక జలగలు

### -ఇష్టారాజ్యంగా పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా - అడు గంటుతున్న భూగర్భ జలాలు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** పెన్నా నదిని ఇసుక బకాసురులు తోడేస్తున్నారు, ఇసుక తరలింపుకు అనుమతులు లేకున్నా గృహ అవసరాల నిమిత్తం చాటున ఇసుక బయటి ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు సిద్ధవటం మండలం ఆనుకొని పెన్నా నది ప్రవహిస్తుంది నదిలో ఇసుక పుష్కలంగా లభిస్తుంది గత వైసిపి పాలనలో ఇసుక మాఫియా పెట్రేగిపోయింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని షరతులతో ఇసుక తరలింపు అనుమతులు వచ్చాయి ఇంటి గృహ నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో అనుమతులు తీసుకొని పెన్నా నది నుండి ఇసుక ఉచితంగా ట్రాక్టర్ ద్వారా తీసుకొని పోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది సిద్ధవటం మండలంలో గుండ్లమాల, దేగనవారిపల్లి, మాచుపల్లి,టక్కోలి, గ్రామాలు ఆనుకొని పెన్నా నది నుండి ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతులు లేకున్నా ప్రతిరోజు ట్రాక్టర్ల ద్వారా కడపకు తరలించి ఒక్కో ట్రాక్టర్ ఇసుక ధర 4000, రూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ చోద్యం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు పగలు, రాత్రి అని తేడా లేకుండా ఇసుకను పెన్నా నది నుండి తోడేస్తున్నారు.



### అడుగంటుతున్న భూగర్భ జలాలు

పెన్నా నదిలో ఇసుక అధిక లోతు తవ్వకాలు చేపట్టడంతో భూగర్భ జలాలు పెన్నా నదిలో అడుగంటు పోయి పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఉచిత ముసుగులో ఇసుక బకాసురులు నిత్యం ఇసుక తరలించి కాసులు సంపాదిస్తున్న నియంత్రణ కట్టడిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు తెలిపారు ఇప్పటికైనా ఇసుక మాఫియాను అరికట్టాలని తెలిపారు ఇసుక మాఫియా పై స్థానిక మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు వివరణ కోరగా సిద్ధవటం మండలంలో ఇసుక తరలింపుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఉచిత ఇసుక గృహ నిర్మాణ పనులకు కావలసిన వారు ముందుగా అనుమతులు తీసుకోవాలని అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతున్న ప్రదేశాలలో తనిఖీలు చేసి పెన్నా నదిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఘనంగా చమర్తి సురేష్ రాజు పుట్టినరోజు వేడుకలు



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట యువ నాయకులు,మదనపల్లె నియోజకవర్గ త్రిసభ్య కమిటీ పరిశీలకులు,రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు పుట్టినరోజు వేడుకలను నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబసభ్యుల మధ్య కోలాహలంగా భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రావణ కాష్టం లాంటి ఆకేపాడు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీని ఉనికిని కాపాడుకుంటూ,ఆ ప్రాంత కార్యకర్తలకు దశాదిశా నేర్పుతూ,ఐక్యమత్యమే మహాబలం అని నమ్మే వ్యక్తి చమర్తి సురేష్ రాజు అని అభిప్రాయ పడ్డారు. అలాంటి వ్యక్తి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,చమర్తి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఒంటిమిట్ట మండలంలో "సుపరిపాలనకు తొలి అడుగు

**(మొదటి పేజీ తరువాయి)** నేరుగా నేతలతో చర్చించే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వానికి ఒక సంవత్సరం పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రజలనడుమకు వెళ్లే ప్రయత్నంలో భాగంగా నిర్వహించబడు తుందనీ, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో మనం చేసిన మంచిని, అభివృద్ధిని వివరించాలని చమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించేలా చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
2 జులై 2025

## సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీపై సమీక్ష సమావేశం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో మంగళవారం "ఇంటింటికి టీడీపీ"కార్యక్రమంపై సమీక్ష సమావేశం పై తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ, మండల స్థాయి టీడీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభావవంతంగా అమలు చేయాల్సిన తీరును చర్చించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని... గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు ప్రజలకు వివరించాలని దాసరిపల్లి జయచంద్రరెడ్డి కార్యకర్తలకు, నాయకులకు తెలియజేసారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త విధిగా తీసుకోవాలని కోరారు.నియోజకవర్గ స్థాయి వ్యాప్తంగా గ్రామ కమిటీ క్లస్టర్, బూత్ ఇంచార్జులు పార్టీ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సందర్శించిన ఇళ్లను నమోదు చేయడానికి తెలుగుదేశం పార్టీ తరపున "మై టీడీపీ" అనే యాప్ అందుబాటులో ఉందని ఈ యాప్ ని ఉపయోగించే విధానాలను వివరంగా జయచంద్రరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన మండల నాయకులు, క్లస్టర్, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో ఘనంగా డాక్టర్స్ డే



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైసిపి నాయకులుచే ప్రముఖ వైద్యులు బ్రహ్మకుమారి, మరో ఇద్దరు వైద్యులను వైసీపీ నాయకులుచే ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన రమేష్ ,నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలను చక్కటి వైద్యంతో ఆదుకుంటున్న వైద్యులను సన్మానించడం ఎంతో ఆనందకరమైన విషయమని వారు అన్నారు. నిత్యం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందజేసి దేవత మూర్తులుగా గుర్తింపబడుతున్నారని వారు డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య,రత్నయ్య తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ భూంపల్లి నాగరాజా పగడాలపల్లి వైసిపి ఇన్చార్జి వాస బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఇబ్రహీం 83 జన్మదిన వేడుకలు.



**పీలేరు మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య విలేకరి ఎస్ ఇబ్రహీం 83వ జన్మదిన వేడుకలు స్థానిక జెండా మాను వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాకరాపేట సింగల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు, మసీద్ ముతవల్లి సంఘ సేవకులు షాజహాన్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ ఇబ్రహీం 83 సంవత్సరాలు పూర్తి చేసుకుని గత 47 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారని, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వీరందరి నుండి మంచి గుర్తింపు ఉందని ఆయన తెలిపారు. ఇబ్రహీం మాట్లాడుతూ సమాజానికి ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధి లాంటి వారని గ్రామ సమస్యల నుండి రాష్ట్ర సమస్యల వరకు ఉన్న సమస్యలతో పాటు సంఘవిద్రోహ సమస్యలు, అధికారులు రాజకీయ నాయకుల అవినీతిని పత్రికా ముఖంగా బహిర్గతం చేసే జర్నలిస్టులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టులు పఠాన్ జాకీ హుస్సేన్, మల్లె లజాకీర్, నంద్యాల నాగరాజు, రామాంజులు, జానం గంగిరెడ్డి, గోపి, హాఫిజుల్లా, రాజు, సురేంద్ర, రవి, తులసి, ప్రభాకర్ , నాయకులు మాజీ సర్పంచ్ హుమయున్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫీ, మేము సైతం సమాజం కోసం ఫౌండర్ షేక్ షాహిన్ షా, మోదిన్ భాష (బుజ్జు, కోశాధికారి షాజహాన్, మహమ్మద్ ఆదిల్ ఖాన్, నవాజ్ భాష, అత్తార్ రిజ్వాన్, సిపిఐ పీలేరు కార్యదర్శి టిఎల్ వెంకటేష్, పీలేరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ సంఘం అధ్యక్షులు కె ఎస్ గౌస్ మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి లంకా దినకర్‌కు పోతుగుంట వినతి



**రాజంపేట,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని కేబీ రాజంపేట నుండి పులపుత్తూరు వరకు రహదారి మరియు రాజంపేట మండలంలోని పులపత్తూరు గ్రామ పంచాయతీ లోని బగ్గిడిపల్లి నుండి యక్రోపల్లి వరకు రహదారి వెంట అటవీ భూమి సంబందించిన సమస్యల పరిష్కారానికి 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ కి పోతుగుంట రమేష్ నాయుడు వినతి పత్రం అందజేయడం జరిగింది.మంగళవారం విజయవాడలోని బిజెపి పార్టీ కార్యాలయంలో 20 సూత్రాల అమల కమిటీ ఛైర్మన్ లంక దినకర్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న అన్నమయ్య జిల్లా లోని కేబీ రాజంపేట నుండి పులపుత్తూరు వరకు రహదారి మరియు రాజంపేట మండలంలోని పులపత్తూరు గ్రామ పంచాయతీ లోని బగ్గిడిపల్లి నుండి యక్రోపల్లి వరకు రహదారి వెంట అటవీ భూమి సంబందించిన సమస్యల పరిష్కారానికి 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ కి తెలియజేసిన వెంటనే పంచాయతీ రాజ్ ఇంజనీర్ మరియు చీఫ్ ఇంజనీర్ ఇద్దరితో మాట్లాడి వారి టేబుల్‌మీద ఉన్న ఈ ఫైల్ పెండింగ్ ను వెంటనే పరిష్కరించాలని వారు కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని వారు తెలియజేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రాజంపేట నుండి కులపుత్తూరు రోడ్డుకు నాలుగు కోట్లు రోడ్డు శాంక్షన్ అయినా కూడా స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా అది పెండింగ్ పడిందని తిరిగి కూటమి ప్రవర్తన అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఆ ఫైల్ కు మోక్షం కలగబోతుందని పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల చొరవ

**- జిల్లాల పర్యటనలతో స్థానిక నేతల మధ్య పెరిగిన సమన్వయం**

**- మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్.షర్మిల ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా వున్న అన్నిజిల్లాల పర్యటనలతో స్థానిక నేతల మధ్య సమన్వయం పెరగడంతోపాటు పార్టీకి నూతన జవసత్వాలు నింపుతున్నారని కితాబునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ రాష్ట్ర పర్యటనలతో పార్టీ శ్రేణులకు నూతనోత్సాహం నింపారని శు భాకాంక్షలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో తాము సైతం పార్టీ బలోపేతం చేయడంపైన ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు.ప్రజల సంక్షేమం కోసం పార్టీ భవిష్యత్తు కోసం కార్యకర్తలు,నాయకులతో సమన్వయం చేసుకోంటూ రానున్న ఎన్నికలకు పార్టీని సమాయాత్తం చేసే దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం 2482 కిలోమీటర్లు ఆమె పర్యటించి భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ శ్రేణులను చైతన్య పర్చడం అభినందనీ యమన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలుగా వై.యస్ షర్మిలా రెడ్డి ప్రజాయాత్రలో భాగంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. షర్మిల పర్యటనల స్ఫూర్తితో పార్టీని అభివృద్ధి వైపు నడిపించడానికి పునరంకితమవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు శు భాకాంక్షలు తెలిపారు.స్వర్గీయ డాక్టర్ వైయస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వైద్య సేవలో పేదలకు తమవంతు సహాయ,సహకారాలను కొనసాగిస్తామని ప్రకటించారు.

## ఎస్టి మినీ గురుకులంను పరిశీలించిన ఐటీడీఏ పీవో

**-ఐటి డిఏ నెల్లూరు ప్రోగ్రాం అధికారి మల్లికార్జున రెడ్డి**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టి మినీ గురుకులం పాఠశాలను మంగళవారం నెల్లూరు అధికారి ఐటి టిఏ ప్రోగ్రాం అధికారి మల్లికార్జున్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన సిబ్బందితోను విద్యార్థులతోనూ ఆయన ముచ్చటించారు. ఆహార పరిస్థితులు పరిసరాల పరిశుభ్రత పట్ల ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకుని పరిశీలించారు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. పూర్తిగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు అవసరమైన వసతులను చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డి టి డబ్ల్యూ తేజస్విని, రైల్వే కోడూరు జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ, వెలుగు యానాది యాంకర్ రామచంద్ర, సి సి మురళి తో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు : దాసరిపల్లి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకల చెరువు మండలం బురకాయలకోట గ్రామంలో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం మరియు రేషన్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు జయచంద్రరెడ్డి మొదట రేషన్ షాపు ప్రారబొత్సవం చేసి అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పింఛన్లను అధికారులు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాసరిపల్లి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసున్నామని ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననులు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలగా తోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు ప్రజా ఉపయోగ ప్రజా అభివృద్ధి తదితర అన్ని కార్యక్రమాలు వేగవంతంగా అమలుకు ముందడుగు వేస్తున్నాయి అందుకు తాను అందరిని సమన్వయ పరచుకొని ముందుకెళ్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టీడీపీ నాయకులు గుత్తికొండ త్యాగరాజు, కేవీ రమణ, ఎర్రగుడి సురేష్,బీజేపీ వేణుగోపాల్ రెడ్డి, జేసీబీ సుధాకర్, షోరూం సూరి,మూగి రవిచంద్ర,ఎం.మౌలా,యస్. రామకృష్ణం రాజు, పి.విజయకుమార్, గోపాల్ రాజు,ఎన్.మౌలాలి,బ్రహ్మానందరెడ్డి,తిప్పరాజు,పాస్టర్ శీనా,మద్దిరెడ్డి,వాహద్, వలి, గంగయ్య, వేణుగోపాల్, జి. వెంకటేష్, ఎగవింటి శంకర, గంగాధర్, మారెప్ప మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో అవ్వ,తాతల జీవితాల్లో వెలుగులు

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి – ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికిన నాగూర్ వలి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రతి నెల ఒకటవ తేదీ అవ్వ, తాతలు,దివ్యాంగులు,వితంతువులకు పండుగ రోజని శాసనసభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఇందులో భాగంగా 14వ వార్డు పరిధిలో స్థానిక టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరుకాగా నాగూర్ వలి ఆధ్వర్యంలో పూలమాల,శాలువాతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ దేశచరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు. అనంతరంనాగూర్‌వలిమాట్లాడుతూఏపీసీఎం చంద్రబాబు నాయుడు,మదనపల్లెనియోజకవర్గాన్నిఎమ్మెల్యేషాజహాన్‌బాషాలు అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారనికొనియాడారు.నియోజకవర్గంలోమౌలిక సదుపాయాలుకల్పినకుపెద్దపీటవేస్తూ,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే జహాపనిచేస్తున్నారన్నారు.అంతేకాకుండాఅర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలనుసకాలంలోఅందజేస్తున్నామన్నారు. మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల 13వ వార్డు నుండి నస్రీన్ తాజ్,నవీన్ చౌదరి, గిరీష్ కుమార్,బాలమాలిశేఖర్‌టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

ఏడి రమేష్ రాజు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయల కోట గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి ఆధ్వర్యంలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడి రమేష్ రాజు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రాయితీ పై అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా రైతులకు జిప్సం ఎరువుఅందుబాటులోఉందని,రైతులు అన్నదాత సుఖీభవ,ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తనకు చెప్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ సిబ్బంది దినేష్ రాజు, కృష్ణ, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగాపాటించాలనినందలూరుఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మంగళ వారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ఆటో లకు పి.సి. నెంబరు లను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ నందు ఆటో డ్రైవర్లు తమ వాహనాలను క్రమ పద్ధతిలో నిలుపు కొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉంచాలని అన్నారు. ఆటోలను రోడ్డుకు అడ్డంగా నిలిపిన, వేగంగా నడిపిన వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని అన్నారు. ప్రయాణికులు సౌమ్య నాథ స్వామి ఆలయం దర్శించుకున్నేందుకు వచ్చే భక్తుల పై దురుసుగా ప్రవర్తించారని అన్నారు. ఎవరు ట్రాఫిక్ నియమాలకు అతీతులు కాదు అని, ప్రతి ఒక్కరి ఆటోకిసంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐసుబ్బరాయుడు,హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, కానిస్టేబులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రీయ మార్గం భవిష్యత్ సాగుకు మార్గదర్శకం



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** సేంద్రీయ మార్గం రాబోయే భవిష్యత్ వివిధ రకాల సాగుకు మార్గ దర్శకమని అన్నమయ్య జిల్లా డీపీఎం వెంకట మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని ఘోరాం చెరువు పంచాయతీలో సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేసిన వివిధ రకాల పంటలను పరిశీలించారు అనంతరం గాలివీడు రైతు సేవా కేంద్రంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులను ఉపయోగించడం వలనదిగుబడిపెరగడమేకాకుండా నాణ్యమైన పంటలు పండుతాయి అని తెలిపారు. సేంద్రియ ఎరువు ద్వారా సాగు చేసిన పంటలను కూరగాయలను తినడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువులను ఉపయోగించి వ్యవసాయం పంటలను సాగు చేయాలని తెలిపారు.

# భరోసా పింఛన్లతో లబ్ధి దారులలో సంతోషం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి



**రాజంపేట,మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో లబ్ధిదారుల కుటుంబాలలో ఆనందం కలుగుతుందని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టౌన్ నూనె వారి పల్లి నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన రాష్ట్రం ఎంతో అప్పుల్లో ఉన్న నెల నెల ఒకటవ తారీఖున ఆశగా ఎదురు చూస్తున్న నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఉదయం 7 గంటల నుండి వారికి అందించడం జరుగుతుందనీ, సేవ చేయాలనే లక్ష్యం ఉంటే ప్రతి పేదవానికి మంచి జరుగుతుందని, అలాంటి మంచి చేసే ప్రభుత్వంరాష్ట్రంలో ఉందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, రాజంపేట టిడిపి మండలఅధ్యక్షులుసుబ్రహ్మణ్యంనాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,సుబ్రహ్మణ్యంనాయుడు,వెంకటసుబ్బయ్య,యువ నాయకులు,జగదాబిపాండురాజు,పరుశురాంనాయుడు, తేజల ఆనంద్, సుధీర్ రాజేష్‌పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# సమాజానికి వైద్యులు అందించే సేవల అమోఘం

సర్పంచ్ జంబు సూర్యనారాయణ

**నందలూరు మేజర్‌న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నందలూరు మండల ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల అధికారి డాక్టర్ శరత్ ను శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి వైద్య సిబ్బందికి రోగులకు పంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంబు సూర్య నారాయణ మాట్లాడుతూ వైద్యులు మరియు వైద్య నిపుణులు అద్భుతమైన కృషిని గౌరవించడానికి భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని. జాతీయ వైద్యుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత సమాజానికి వైద్యులు అందించే సేవలను గౌరవించడం మరియు గుర్తించడం ఈ దినోత్సవ లక్ష్యం అని వైద్య రంగంలో సాధించిన విజయాలు మరియు పురోగతులను జరుపుకోవడానికి మరియు యువకులు వైద్య వృత్తిలో వృత్తిని కొనసాగించడానికి ప్రోత్సహించడానికి కూడా ఇది ఒక రోజుని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనుకుర్తి వెంకటయ్య,షేక్ మౌలా,మట్టి బాబు పఠాన్ మెహర్ ఖాన్, చుక్క కొండయ్య,శివ నరసింహులు వైద్య సిబ్బందిశైలజ.సునీల్. పద్మావతి ఆరీఫ్.ఈగ మధు సుధన్ రెడ్డి ఖాదరబాషా తదితరులు పాల్గొన్నారు,



# అభివృద్ధి సంక్షేమం జగన్ తోనే సాధ్యం





## దళితులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** పేదల అభివృద్ధి సంక్షేమం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యేగడికోటశ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం పాలెంగడ్డ పాపన్న గారిపల్లె,హరిజనవాడలో మాజీ జెడ్ పిటిసి ఉపేంద్రారెడ్డి, తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. దళిత ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేకమై, పేరు పేరునా ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలను,అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందేవని, దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేసి, దళితుల పక్షపాతిగా నిలిచారని దళితవాడ ప్రజలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏ పథకాన్ని సక్రమంగా ఇవ్వలేదని ప్రజలను నమ్మించి మోసం చేశారని నేటికీ రైతు భరోసా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే : రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందు తున్న పాలెంగడ్డ పాపన్నగారిపల్లె హరి జనవాడకు చెందిన సుబ్బరాయుడు, చంద్ర అనే వైఎస్ఆర్ సిపి కార్యకర్తలును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపిటిసి శివయ్యను పరార్శించి, ఆరోగ్య పరిస్థితుల నడిగి తెలుసుకున్నారు. గాండ్లపల్లికు చెందిన వైఎస్ ఆర్సిపి కార్యకర్త ప్రసన్న కుమార్ ను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తుతులనడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయ కులు గొర్ల రమేష్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,ఆనంద్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కలకడ నాగిరెడ్డి, సర్పంచ్‌లువెంకట రమణ నాయక్, అంచల రామచంద్ర, ఎంపిటిసి భద్రయ్య, వైసీపీ నాయకులు కిషోర్ రెడ్డి, జాఫర్, మహే శ్వర, బలరాం, నరసింహారెడ్డి, శంకరయ్య నాయుడు, కోటఆంజ నేయులు నాయుడు, జయ నారాయణరెడ్డి,అనీల్ కుమార్, బాలు, నాగరాజు, సుదర్శన్, అంజన్ కుమార్, అరవింద్ త దితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కళాశాలలో ఉన్న హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ చెన్నయ్యను ఘనంగా సత్కరించారు. కళాశా లలో పనిచేస్తున్న అధ్యాపకులు,విద్యార్థులు మరియు సిబ్బందికి చేస్తున్న ఎనలేని సేవలకు కృతజ్ఞతగా ఈ సత్కారము చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. సమాజం పట్ల వైద్యుల అంకితభావం,సేవా మరియు నిస్వార్థ సహకా రాన్ని గౌరవించడానికి సగర్వంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆయన అన్నారు.ముఖ్యంగా కోవిడ్ - 19 మహమ్మారి వంటి సవాలుతో కూడిన సమయాల్లో ప్రాణాలను కాపాడటానికిప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడానికి వైద్యసమాజం చేసిన అచంచలమైన నిబద్ధతకు ఈ కార్యక్రమంహృదయపూర్వకనివాళిగా నిలిచిందన్నారు. ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడంలో వైద్యుల కీలకపాత్రను మరియు మానవ జీవితాన్ని కాపాడటంలో వారి అవిశ్రాంత కృషిని ప్రశంసించారు. వైద్యులు కలిగి ఉన్న అంకితభావం,కరుణ మరియు జీవితాంతం నేర్చుకునే విలువలు అన్నిరంగాలలోని నిపుణులకు కూడా ఒక నమూనా అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,ఇంటర్నేషనల్ సెల్ డీన్ శ్రీమంత్ బసు,పార్క్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్,డాక్టర్ పి.రమేష్ రెడ్డి,డాక్టర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన విభాగం సమావేశంలో పాల్గొన్న జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** విజయవాడ తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన యువజన విభాగం సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి సమావేశంలో పాల్గొనడం జరిగినది.



# ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా వృద్ధురాలికి ఆర్థిక సహాయం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఓబులువారిపల్లి మండలం అరవపల్లి గ్రామంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.20,000 ఆర్థిక సహాయం .రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు.ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ముక్కా ఫౌండేషన్ తమ వారికోసం నిరంతరం ముందుంటుంది అని మరోసారి చాటిచెప్పింది. సహాయాన్ని స్వయంగా ఇంటికే వెళ్లి అందజేయడం మానవతా విలువలకే నిదర్శనం.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో, ప్రజల బాధలను అర్థం చేసుకుని వారికి సహాయం చేయడమే నిజమైన సేవకు ఆదర్శం. మా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్నవారి పక్కనే నిలుస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొని ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి సంక్షేమ ఆలోచనలకు అనుగుణంగా ముక్కా ఫౌం డేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాల వల్లే ప్రజల్లోకి నమ్మకం చేరుతుంది, రైల్వే కోడూరు ప్రజల కోసం ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎప్పుడు సహాయం చేస్తూనే ఉం టుంది.. ఇదిఎంతో హర్షించదగిన విషయం" అని అన్నారు.స్థానిక ప్రజలు ముక్కా ఫౌండేషన్‌ను ముక్కా వరలక్ష్మికి హృదయపూ ర్వకంగా అభినందిస్తూ, వారి సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిఖార్సయిన పసుపు సైనికుడు పఠాన్ ఖాదర్ ఖాన్



## పుట్టినరోజు వేళ కొనియాడిన కూటమి నాయకులు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు పఠాన్ ఖాదర్ ఖాన్ అని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు,తాజ్ హెూటల్ గ్రూప్స్ అధినేత పఠాన్ ఖాదర్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు కూటమి నాయకులైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), ఎస్.ఏ.మస్తాన్, రాటకొండ మధుబాబు, నాదెళ్ల విద్యాసాగర్,సూదిళ్ల సుధాకర్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,జంగాల శివరాం రాయల్,గంగారపు రామ్మూర్తి నాయుడు, దారం అనిత,దారం హరిప్రసాద్,బొమ్మిశెట్టి పురుషోత్తం,తమ్మిశెట్టి రామకృష్ణ,సర్పంచ్ ప్రభాకర్ ,పెంచుపాడు స్వామి,సంగం శ్రీనివాసులు,పోతపోలు వెంకటేష్, ఎస్.ఎల్.వి రఘు, మాజీ కౌన్సిలర్లు రాధమ్మ, పులి మహాలక్ష్మి,నరసింహా రెడ్డి,ఆయుబ్ బాషా,బావాజాన్, శ్రీకాంత్,శివకృష్ణ,గండికోట గణేష్ బాబు తదితరులు హాజర య్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,పూల మాల లు,శాలువాలతో సత్కరించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలుతెలిపారు.ఈసందర్భంగాపలువురు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీకి పఠాన్ ఖాదర్ ఖాన్ విశేషమైన సేవలు అందిస్తున్నారన్నారు. తెలు గుదేశం పార్టీలో వివిధ హెూదాలలో ఆయన పనిచేశారని ,ఆయన సమర్థతను గుర్తించిముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడిగాబాధ్యతలుఅప్పగించారన్నారు.టిడిపికి అభ్యున్నతికి నిర్విరామ కృషిచేస్తున్న పఠాన్ ఖాదర్ ఖాన్ ఇలాంటి పుట్టినరోజువేడుకలుమరెన్నోజరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని అకాంక్షించారు.

# రేపటి నుండి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వివరిద్దాం



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరునియోజకవర్గంముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈనెల రెండవ తేదీ నుండి నెలపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న యూనిట్, క్లస్టర్ భూత్ ఇన్చార్జిలు కే ఎస్ ఎస్ సభ్యులతో ఆయన కలికిరి మండలం తమ స్వగ్రామం నగిరిపల్లిలో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో దీపం పథకం కింద మూడు సిలిండర్లు, తల్లికి వందనం పేరుతోఎంతమందిపిల్లలుఉంటే అంతమం దికి 15000 రూపాయలు, వృద్ధులు వితం తువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించాలని ఆయన టిడిపి శ్రేణులను సూచించారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకుఅన్నదాతసుఖీభవపథకం కిందరైతు లకు 20 వేల రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్, నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేస్తూ వారికి సంపన్నులు చేయడమే కూటమి పార్టీ లక్ష్యమని ఈ పథకాలన్నిటిని ప్రజలకువివరిం చాలని ఆయనతెలిపారు.డోర్టుడోర్ కార్యక్రమానికి మై టిడిపి అనే యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆ యాప్ లో ఫోటోలు పొందుపరచాలనిఆ యాప్ ను ఉపయోగించే విధానాలను వివరించాలని కోరారు.ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన ఏడాది సం దర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టినటువంటి కార్యక్రమా లు, విజయాలు చేపట్టబోయే ప్రక్రియ డోర్ టుడోర్కార్యక్రమాన్నివివరించారు.ఈ కార్య క్ర మంలో పీలేరు నియోజవర్గ ప్రజాప్రతి నిధులు కూటమి శ్రేణులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని డిమాండ్

- ఎలక్ట్రికల్ వాటర్ వర్క్స్ పనిచేసినటువంటి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- తల్లికి వందనం ముస్సిపల్ కార్మికులకు వర్తింప చేయాలి

**రాజంపేట మేజర్న్యూస్:** రాజంపేట– మున్సిపల్ ఆఫీస్ దగ్గర సీఐ టీయూ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లా డుతూ గతంలో మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు16 రోజులు సమ్మె చేశారు సమ్మెకాల పు వేతనాలు ఇవ్వాలని జీవోలు ఇచ్చినా కూడా ప్రభుత్వం అమలు చేయకుండా నిలిఎ ి వేయడం దుర్మార్గమన్నారు. మున్సిపాలిటీ వాటర్ సెక్షను ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ఆఫీ సులో పనిచేసినటువంటి కార్మిక సమస్యలు పరి శీలించకుండా నాంచులు ధోరణి వ్యవహ రిస్తుందివాళ్లుడిమాండ్లువెంటనే పరిష్కరిం చాలని.మున్సిపల్ కార్మికులు వారికి పిల్లలకు తల్లికి వందనం ఇవ్వాలని అధికారులకు రాష్ట్ర మంత్రికి అర్జీలు ఇచ్చి నిరసన వ్యక్తం చేసాం ఇంతవరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నది వెంటనే ఈ డిమాండ్ ప్రశ్నించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్కార్మికులంఆందోళన సిద్ధమైతా మనిచెప్పితెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమ ంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధానకార్యదర్శిపివి రమణ కోశాధికారి లక్ష్మీదేవి రాజంపేట మున్సిపల్ నాయకులు సాలమ్మ ప్రసాదు బుజ్జయ్య రమణ రవి శంకర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# వెలుగులో టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్స్ అందచేత

– హాజరైన ఆడిషనల్ డి.ఎం.ఎచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు





**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆడిషనల్ డి.ఎం. ఎచ్.ఓ డా రమేష్ బాబు అన్నారు.మంగళవారం పిఎమ్ టిబిఎ కార్యక్రమంలో భాగంగా వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షతన వెలుగు స్కూల్ నందు సంస్థ సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి 10 మంది టిబి వ్యాధి గ్రస్తులను 6 నెలలపాటు దత్తత తీసుకొని పౌస్టికహారం అంద చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా ఆడిషనల్ డి.ఏం.ఎచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు,మదనపల్లి టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలో టిబితో బాధపడే వారికి పౌష్టికాహారం అందించేందుకు మరింతమంది దాతలు ముందుకు రావాలని,ఈరోజు వెలుగు సంస్థ ముందుకు వచ్చి 10 మంది నిర్ధారిత టిబి పేషంట్ లను దత్తత తీసుకొని 6 నెలలపాటు పౌష్టిక ఆహారమ్ కిట్లు అందచేయడం ఎంతో సంతోషంగా ఉందని మానవత సేవచేస్తూ కూడా టిబి పేషంట్లను అదుకోవడం ద్వారా వారికి భరోసా కల్పించి టిబి నివారణకు కృషి చేయడానికి ముందుకు వచ్చిన ఉదయ్ మోహన్ రెడ్డికి వైద్య ఆరోగ్య సంస్థ తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరుగుతుందనితెలిపారు.డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం టిబి నివారణ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,అందులో ప్రధానంగా నిక్ష్యయ పోషణ కింద నిర్ధారిత టిబి పేషంట్లకు దాతల సహకారంతో పౌష్టిక ఆహారం అందచేయడం జరు గుతుందని,టిబి రోగులలో అధ్యధికంగా కటిక పేదవారు, వయో వృద్ధులు,నిరాశ్రయులు,పసికూనలు,గర్భిణి స్త్రీలు ఉన్నారని వీరందరికీ టిబి నివారణ కోసం మందులతోపాటు పౌస్టిక ఆహారం అవసరమని మరింత మంది దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్ లను దత్తత తీసుకొని టిబి రహిత మదనపల్లి కొరకు కృషి చేయాలని పిలుపునిస్తూ ఇందుకు పాత్రికేయులు కూడా సహకారం అందివ్వాలని కోరారు.ఈ సందర్భంగా వెలుగు సంస్థ టిబి రోగులకు పట్టణాలలో గ్రామాలలో అవగాహన కల్పించడానికి టిబి యూనిట్ మదనపల్లికి డాక్టర్లచే మైక్ వితరణగాఇవ్వడంజరిగింది.వెలుగుస్కూల్ ప్రిన్సిపల్ లీనాకుమారి, సోషియల్వర్కర్గీత,ఏ.ఎన్.ఎంగీతాంజలి క్షయ నివారణ ఉద్యో గులు దయాలన్,ప్రభాకర్,శాంతి,వనజకుమారి,సుశీల,తరుణ్ పాల్గొన్నారు.

# 365 రోజులు భూమిని పచ్చగా కప్పి ఉండేలా పంటలు సాగు చేయించాలి



**రామాపురం మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలోని అధునాతన పద్ధతులతో 365రోజులు 25 రకాల పంటల సాగుతో భూమిని పచ్చంగా కప్పేశాల రైతులకు పంటల సాగు చేయించేలా సూచనలు సలహాలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి జి శివ నారాయణ పేర్కొన్నారు మండలంలోని నీలకంఠరావుపేటలో మండల వ్యవసాయ అధికారిణి నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సాగు చేస్తున్న వేరు శనగ కంది పంటలు యందు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు 365 రోజులు25 రకాల పంటలు సాగు చేసే పచ్చదనంతో భూమిని కప్పి ఉండేలా పంటలు సాగు చేసే విధంగా సూచనలు సలహాలు ఇస్తూ ఉండాలన్నారు గ్రామాలలో భూమి లేని రైతులు కౌలుకు భూములు తీసుకొని సాగు చేసే కౌలు రైతులు రైతు సేవ కేంద్రాల్లో కౌలు రైతులు గా గుర్తింపు కార్డులనుపొందవచ్చునున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 80% శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్ అందజేస్తున్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు వ్యవసాయ రంగంలో వస్తున్నఅధునాతనపద్ధతులనుకొత్త టెక్నాలజీలను ఉపయో గించు కొని వ్యవసాయ పద్ధతులను ఆధునీకరించు కోవాలన్నారు ఈ కార్యక్ర మంలో లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి ఎంఏఓ వైనాగమణి నీలకంఠరావుపేట గ్రామ సర్పంచ్ ఆయుబ్ ఖాన్ ఉప సర్పంచ్ మహమ్మద్ బాషా రైతు సేవ కేంద్రం వి ఏ ఏ హరిత మండల ప్రకృతివ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నూతనఅధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కోడూరు బిజెపి నాయకులు





**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన రథసారథి పి,వి,ఎన్, మాధవ్ ఎన్నికైన శుభ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ నందు నూతన రాష్ట్ర అధ్యక్షుల కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 1 జూలై 2025న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఎన్నికయ్యారు. మాధవ్ తన తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీ.వీ. చలపతిరావు అడుగుజాడల్లో విద్యార్థి దశలో ఏబీవీపీలో చేరి పలు కార్యక్రమాల్లో పాల్గొని 2003లో భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)లో చేరి క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి 2003 నుండి 2007 వరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుని, 2007 నుండి 2010 వరకు బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2010 నుండి 2013 వరకు బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.మాధవ్ 2017లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికై శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్గాపనిచేసి తన విలువైన సేవలను పార్టికి అందించిన కారణంగా వారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం చంగల్ రాజు , తోట శ్రీనివాసు లు, పులపత్తూరిరామసుబ్బారెడ్డి, వాకచర్ల సుబ్బారావు ,చంద్రశేఖర్ , మరియు సాయం శ్రీధర్, ముక్కా రూపేష్ రెడ్డి, రెడ్డి కృష్ణ రాయల్, మనోహర్ రెడ్డి.మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 28వ రోజుకు చేరిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె

- మద్దతు తెలిపిన ఐటియుసి డివిజన్ కన్వినర్ జి.కృష్ణమూర్తి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లె మునిసిపాలిటిలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె 28వ రోజుకు చేరుకుంది.మంగళవారం జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మెకు ఐటియుసి డివిజన్ కన్వినర్ జి.కృష్ణమూర్తి మద్దతు ప్రకటించారు.అలాగే సమ్మెలో కార్మికులతో కలసి కూర్చొని ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడంతోపాటు నినాదాలు చేశారు.ఈ సందర్బంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ 28 రోజులుగా మదనపల్లెలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె పట్ల రాష్ట ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ఇంజనీరింగ్ టెక్నికల్ కార్మికులకు 29,200 రూపాయలు, నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 జీతాలు ఇవ్వాలని కార్మికుల న్యాయమైన డిమాండ్లు సమంజసమైనవన్నారు.వాటిని ప్రభుత్వం నెరవేర్చకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.కార్మికులకు చెల్లించాలని జీతాలు ఇస్తున్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేయడం తగదన్నారు.కావున ప్రభుత్వం ఇప్పటికైన కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్య లను పరిష్కారం చేయని పక్షంలో రానున్న రోజులలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు ఎస్.కె.రెడ్డెప్ప, బాబు, గోపాల కృష్ణ,నాగరాజు,సజాద్,కుమార్, మహేష్ ఏం ఎస్ కన్నయ్య, రాజేశ్వరి మరియు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీలో నిత్యకృషీవలుడు పఠాన్ ఖాదర్ ఖాన్

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంస



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో నిత్యకృషీవలుడు పఠాన్ ఖాదర్ ఖాన్ అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు,టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై పఠాన్ ఖాదర్ ఖాన్ ని శాలువా,పూలమాలతో సన్మానించి పుట్టిన రోజుశుభాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సోదర సమానుడైన పఠాన్ ఖాదర్ ఖాన్ టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్నార న్నారు.వైసిపి దాడులు,దౌర్జన్యాలు,అక్రమ కేసులను ఎదుర్కొనే నిలబడ్డారని కొనియాడారు.తనకు అన్నివిధాలుగా చేదోడు వాదోడుగా ఉంటున్నారని ప్రశంసించారు. ఆ భగవంతుడు ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఎస్.ఆర్.షంషీర్, గంగారపు రామ్మూర్తి నాయుడు, బొమ్మిశెట్టి పురుషోత్తం,శ్రీరామ సహదేవనాయుడు,ఆర్.ఆర్ వీధి బాబా,సీతక యుగంధర్, పెంచుపాడు స్వామి,నక్కలదిన్నె శీనా నాయక్,దాదు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమం






**కురబలకోట,మేజర్న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు రెండు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విశ్వం ఐక్యుఏసి టీం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంపోడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అజయ్ భగవత్ పాల్గొని విశ్వం ఇంజనీరింగ్ అధ్యాపకులకు మొదటిరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ ద్వారా విద్యా లక్ష్యాల ప్రణాళిక,కోర్స్ అవుట్ కంల రూపకల్పన మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని మాన్యంగా అంచనా వేసే విధానాలపై లోతుగా అవగాహన కలిగించారు.అదేవిధంగా ప్రస్తుత విద్యావిధానంలో విద్యా బోధన పద్ధతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుకి ధీటుగా ఉపాధ్యాయులు,విద్యార్థులకు వివిధ స్థాయిలలో ఉన్న మెలకు వలువాటి వివరణలు అధ్యాపకులకు తెలియ జేశారు.ఈ శిక్షణ ఫ్యాకల్టీకి నూతన విద్యావిధానాలపై అవగాహన పెంపొం దిం చడం లో కీలక పాత్రపోషిస్తున్నదని పేర్కొన్నారు.డీన్ఐ క్యుఏసి డాక్టర్ బి.సురేష్ బాబు మాట్లాడుతూ ఈ విద్యావిధానం ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పఠనం కాకుండా జీవన నైపుణ్యాలు ఉపాధి నైపుణ్యాలు సామా జిక బాధ్యతగలవ్యక్తులుగా ఎదుగగలరని తెలిపారు.ఈఓబిఇ విధానం ద్వారావిద్యార్థులఉన్నతవిద్యాప్రమాణాలుమెరుగు పరచగలమ ని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి అధ్యా పకు లకు తెలియజేశారు.ఈ ఓబిఈ విద్యా విధానం పరీక్షల ద్వారానే కాకు ండా ప్రాజెక్టులు ప్రజెంటేషన్లుపీర్ అసెస్మెంట్లువంటివి ఉపయోగి ంచి విద్యార్థుల ప్రతిభను విశ్లేషిస్తుందని విశ్వం ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమం నందు పాల్గొనిప్రస్తుతతరుణంలో ఉన్న ఏఐ టెక్నాలజీకి సమాంతరంగా విద్యాపద్ధతులనుమెరుగుపరుచుకోవాలనిఅధ్యాపకులకు తెలియజేశారు.

## పీవీఎన్ మాధవ్కి శుభాకాంక్షలు తెలిపిన మనోహర్ రెడ్డి



**పుల్లంపేట, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్కి పుల్లంపేట బిజెపి మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ్ ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించడం మాకు గర్వంగా ఉందనీ, మీ నిబద్ధత, పార్టీ పట్ల విధేయత, నాయకత్వం కార్యకర్తల మీద గల ప్రేమతో, రాష్ట్రంలో బిజెపి ను మరింత బలపరుస్తారని మాకు నమ్మకం ఉందనీ,ఎమ్మెల్సీగా చేసిన సేవలు మరియు ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడిగా మీరు చేపట్టబోయేకొత్త ప్రయాణం, ఆంధ్రప్రదేశ్లో పార్టీనిమరింతబలోపేతం చేస్తూ భవిష్యత్తులో రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తారని, అందుకు తాము అంతా సైనికులుగాపనిచేస్తామనిఆయన తెలియజేశారు.




## రేషన్ షాపు ప్రారంభించిన జయచంద్ర రెడ్డి



**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం అంకిరెడ్డిపల్లి గ్రామం అంకిరెడ్డిపల్లి గ్రామంలో తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి మొదట రేషన్ షాపు ప్రారబొత్సవం చేసి రేషన్ పంపిణీ చేశారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పింఛన్లను అధికార సిబ్బంది స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు జయచంద్ర రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దాసరిపల్లి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు మన ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననులు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన అధినేత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలగా తోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు ప్రజా ఉపయోగ ప్రజా అభివృద్ధి తదితర అన్ని కార్యక్రమాలు వేగవంతంగా అమలుకు ముందడుగు వేస్తున్నాయి అందుకు తాను అందరిని సమన్వయ పరచుకొని ముందుకెళ్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేంద్రనాయుడు, బూర్లపల్లి వెంకటరమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేశరెడ్డి, రామచంద్ర, రామాంజి, సత్తి, వెంకటరెడ్డి, గంగులప్ప, రాము, మల్లెల సర్పంచ్ శ్రీకంత రెడ్డి, పీటీయం సర్పంచ్ శంకర, విశ్వనాథ, శ్రీరాంరెడ్డి, సురేష్, హరి, నందిమూర్తి, సాయి మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లస్ టు పాఠశాలల్లోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**గతంలో పనిచేసిన ఉపాధ్యాయులకే ప్రాధాన్యత ఇవ్వాలి - విద్యాశాఖ కమిషనర్ ను కోరిన ఎన్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు**



**రాయచోటి ,మేజర్‌న్యూస్ :** ప్లస్ టు పాఠశాలల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయడంతో పాటు గతంలో అక్కడ పనిచేసిన ఉపాధ్యాయులకే ఖాళీల భర్తీ ప్రాధాన్యత ఇవ్వాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు కోరారు. మంగళవారం అయన విజయవాడలోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజును కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో సబ్జెక్టులకు పదోన్నతులు కోసం 1.5 నిష్పత్తిలో సీనియారిటీ లిస్టులు ప్రకటించినప్పటికీ పదోన్నతి కోసం చాలామంది అభ్యర్థులు సుముఖంగా లేని కారణంగా ఖాళీలు భర్తీ కాలేదన్నారు.మొదటి లిస్టు కాకుండా రెండవ లిస్టులో ఉన్న ఉపాధ్యాయులను కౌన్సెలింగ్ కు పిలిచి పదోన్నతులను భర్తీ చేయాలని కోరారు.ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవర్ తో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని కోరారు.బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ పొజిషన్ ఐడి క్రియేట్ చేసి కనీసం జూలై 6 వ తేదీలోగా సప్లమెంటరీ బిల్లు పెట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.వర్క్ అడ్జస్ట్మెంట్ జరుగుతున్న దృష్ట్యా ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదుగురు ఉపాధ్యాయులను కొనసాగించాలని డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో వెబ్ ఆప్షన్ ఇచ్చినప్పటికీ బదిలీల్లో సదరు ఖాళీలు అలాట్ కాలేదన్నారు.బదిలీలు పూర్తయ్యే నాటికి కడప జిల్లాలో700సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు.అయితే డీఎస్సీ ద్వారా కేవలం కడప జిల్లాలో 217 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్న కారణంగా సుమారు 500 ఖాళీలు ఒక జిల్లాలోనే ఏర్పడే పరిస్థితి నెలకొనడంతో ప్రాథమిక విద్య కుంటుపడే పరిస్థితి ఉన్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలను సమీకరించి ఉపాధ్యాయ నియామక పరీక్ష ద్వారా వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు.ప్రస్తుతం జరిగిన బదిలీల్లో ప్లస్-2 కు బోధిస్తున్న ఉపాధ్యాయులు బదిలీ అయిన దృష్ట్యా ప్రస్తుతం భర్తీ చేస్తున్న ప్లస్-2 ఖాళీల్లో గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంద్వారాప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇటీవల నాణ్యమైన సన్న బియ్యంతో తయారుచేసిన భోజనాన్ని అందిస్తున్న కారణంగా విద్యార్థులు అధిక పరిమాణంలో భోజనం స్వీకరిస్తున్న దృష్ట్యా ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రస్తుతంఅందించేబియ్యం పరిమాణాన్ని మరింత పెంచాలని కోరారు.

# జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలి

- గ్రామపంచాయతీలలో ప్రత్యేక క్యాంపు ల ద్వారా ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆర్థిక సమ్మిళితత్వం కోసం విస్తృత ప్రచారం చేయాలని జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రచార కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలను ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# పెన్నా తోడేస్తున్న ఇసుక జలగలు

**ఇష్టారాజ్యంగా పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా - అడు గంటుతున్న భూగర్భ జలాలు**

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** పెన్నా నదిని ఇసుక బకాసురులు తోడేస్తున్నారు, ఇసుక తరలింపుకు అనుమతులు లేకున్నా గృహ అవసరాల నిమిత్తం చాటున ఇసుక బయటి ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు సిద్ధవటం మండలం ఆనుకొని పెన్నా నది ప్రవహిస్తుంది నదిలో ఇసుక పుష్కలంగా లభిస్తుంది గత వైసిపి పాలనలో ఇసుక మాఫియా పెట్రేగిపోయింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని షరతులతో ఇసుక తరలింపు అనుమతులు వచ్చాయి ఇంటి గృహ నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో అనుమతులు తీసుకొని పెన్నా నది నుండి ఇసుక ఉచితంగా ట్రాక్టర్ ద్వారా తీసుకొని పోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది సిద్ధవటం మండలంలో గుండ్లమాల, దేగనవారిపల్లి, మాచుపల్లి,టక్కోలి, గ్రామాలు ఆనుకొని పెన్నా నది నుండి ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతులు లేకున్నా ప్రతిరోజు ట్రాక్టర్ల ద్వారా కడపకు తరలించి ఒక్కో ట్రాక్టర్ ఇసుక ధర 4000, రూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ చోద్యం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు పగలు, రాత్రి అని తేడా లేకుండా ఇసుకను పెన్నా నది నుండి తోడేస్తున్నారు,

**అడుగంటుతున్న భూగర్భ జలాలు :** పెన్నా నదిలో ఇసుక అధిక లోతు తవ్వకాలు చేపట్టడంతో భూగర్భ జలాలు పెన్నా నదిలో అడుగంటు పోయి పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఉచిత ముసుగులో ఇసుక బకాసురులు నిత్యం ఇసుక తరలించి కాసులు సంపాదిస్తున్న నియంత్రణ కట్టడిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు తెలిపారు ఇప్పటికైనా ఇసుక మాఫియాను అరికట్టాలని తెలిపారు. ఇసుక మాఫియా పై స్థానిక మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు వివరణ కోరగా సిద్ధవటం మండలంలో ఇసుక తరలింపుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఉచిత ఇసుక గృహ నిర్మాణ పనులకు కావలసిన వారు ముందుగా అనుమతులు తీసుకోవాలని అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతున్న ప్రదేశాలలో తనిఖీలు చేసి పెన్నా నదిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఘనంగా జాతీయ డాక్టర్స్ డే దినోత్సవం




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం గాంధీనగర్ లో ఉన్న విస్డం సీబీఎస్ఈ స్కూల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరాధ్య వైద్యసంస్థల ఎండి విష్ణు వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హజర్రై, పాఠశాల విద్యార్థులకు డాక్టర్స్ యొక్క ప్రాముఖ్యతను, వైద్య వృత్తి విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విస్డం విద్యాసంస్థల చైర్మన్ ప్రదీప్ , అకడమిక్ డైరెక్టర్ మదన్ మెహన్ , ప్రిన్సిపాల్ ప్రియాంక, పాఠశాల సిబ్బంది. మరియు విద్యార్థులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగినది.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు

**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని మంగళవారం స్థానిక హెూప్ హైస్కూల్ నందు బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ దివ్య వలిగట్ల,డాక్టర్ దీప్తి వలిగట్లచే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా డాక్టర్లు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం కళాశాలకు గ్రీన్ బోర్డును అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ దివ్య వలిగట్ల,డాక్టర్ దీప్తివలిగట్ల సంయుక్తంగా మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ నందు 6 సంవత్సరాలుగా ఎంతో మంది రోగులు మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు,వెన్నెముక నొప్పి,సోరి యాసిస్, ఆస్మా వంటి ఎన్నో రకాల దీర్ఘకాలిక జబ్బుల నుండి ఉపశమనం పొందుతు న్నారన్నారు.అనంతరం స్థానిక ఉపాధ్యాయులు మాట్లాడుతూ యంగ్ ఉమెన్ అచివర్స్ అవార్డు పొందిన అక్కచెల్లెళ్లు ఆయుర్వేద వైద్యం ద్వారా ఎంతో మందికి సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీతకు మారి, సునంద,దినేష్,ముని వెంకటప్ప, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664